

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 30 నవంబర్ 2023 | www.navatelangana.com

నేడే పోలింగ్



పోలింగ్ నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లు

- మూడు జిల్లాల్లో 11 నియోజకవర్గాలు • 27.79 లక్షల మంది ఓటర్లు
- 3,339 పోలింగ్ కేంద్రాలు • 11 నియోజవర్గాల బరిలో 222 మంది
- 5.30 గంటలకు మాక్ పోలింగ్ • సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా
- వెబ్‌కాస్టింగ్, వీడియో కవరేజ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ • జిల్లాల్లో 144 సెక్షన్ అమలు

వివరాలు 2లో..

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి
ఓట్ల పండుగలో పోలింగ్ ఘట్టం మొదలైంది. మూడు జిల్లాలోని 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 222 మంది బరిలో ఉన్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ మూడు జిల్లాల్లో కలిపి 27.79 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహిణ కోసం మూడు జిల్లాల్లోని ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈవీఎంలు, మెటీరియల్‌తో పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పొద్దున 5.30 గంటలకు మాక్ పోలింగ్‌తో పోలింగ్ ప్రక్రియ షురూ కానుంది.

ఉద్యోగ బాధ్యత ఒకవైపు.. కన్నబిడ్డపై మమకారం మరోవైపు

- ఎన్నికల బందోబస్తుకు హాజరైన మహిళా పోలీసు సిబ్బంది
- కన్న బిడ్డను వదిలి విధుల్లోకి హాజరు

వార్త మెయిన్‌లో..



ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్

ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ - మెదక్
తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. కుల్చారం మండలంలోని పైతరా గ్రామంలో నీటి సరఫరా చేసే ఉద్యోగి బట్ట జీవయ్య ఎన్నికల నియమావళికి విరుద్ధంగా, రాజకీయ పార్టీలో చేరి ప్రచారం చేస్తూ విధులను నిర్లక్ష్యం చేశాడని సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఆ ఫిర్యాదుపై మిగతా 2లో..

పోలీసుల విధులకు ఆటంకం

- 14 మంది యువకులపై కేసు నమోదు
- పెద్ద చికోడ్ గ్రామంలో ఘటన

నవతెలంగాణ దుబ్బాక రూరల్
శాసనసభ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక పట్టణం, మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంది. విధులు నిర్వహిస్తున్న పోలీసులను పెద్దచికోడ్ గ్రామానికి చెందిన 14 మంది యువకులు ఆటంకపరచడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్సై వి గంగరాజు తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం రాత్రి 12 గంటలకు దుబ్బాకకు చెందిన ఓ మిగతా 2లో..


నేడు చింతమడకకు సీఎం



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ స్వగ్రామమైన చింతమడక గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని సీపీ శ్వేత తెలిపారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలో సీపీ శ్వేత, పోలీస్ సిబ్బందితో కలిసి చింతమడక గ్రామంలో హెలిప్యాడ్ స్థలాన్ని, పోలింగ్ బూత్ సెంటర్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఏసీపి సురేందర్ రెడ్డి, సర్పంచ్ హంసకేతన్ రెడ్డి, ఎంపీటీసీ జ్యోతి దేవేందర్, ఉప సర్పంచ్ మోత్కు రవి, మరియు బీఆర్ఎస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చింతమడకలో ఓటు వినియోగించుకోనున్న సీఎం
తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ స్వగ్రామమైన చింతమడక గ్రామంలో తమ ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకుంటారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలో మంత్రి హరీష్‌రావు హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ హంసకేతన్ రెడ్డి, ఎంపీటీసీ జ్యోతి దేవేందర్, ఉప సర్పంచ్ మోత్కు రవి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికల విధి నిర్వహణపై దిశా నిర్దేశం
- అడిషనల్ డీసీపీ అందే శ్రీనివాసరావు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
నేడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ డీసీపీ అందే శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో నియోజకవర్గ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న రూట్ మొబైల్ అధికారులకు సిబ్బందికి, పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే మిగతా 2లో..

నవతెలంగాణ

ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు విచారణ చేశారని, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు నిజమేనని తేలడంతో అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మసాయిపేట పశు సంవర్ధక శాఖలోని ప్రాథమిక కేంద్రంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.విద్యాసాగర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా గ్రామంలో రాజకీయ పార్టీ నిర్వహిస్తున్న ప్రచారంలో కండువాతో ప్రచారం చేశారని, వీడియో రికార్డ్‌తో ఫిర్యాదు చేశారన్నారు. వివిధ శాఖ అధికారులతో నిర్ధారణ చేయగా నిర్ధారణలో ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లు రుజువైనందున అతన్ని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ ప్రచారాలలో పాల్గొనకూడదని, ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే సీసీఏరూల్, ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

పోలీసుల విధులకు ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)



బీఆర్ఎస్ కార్యకర్త తన కారులో అక్రమంగా మద్యం, డబ్బులు తరలిస్తున్నారని పెద్దచీకోడ్ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కారును అడ్డగించారు. సమాచారం అందుకున్న దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని కారును క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో ఎలాంటి నగదు, మద్యం దొరకలేదు. కేవలం బీఆర్ఎస్ అభ్యర్థికి సంబంధించిన గోడపత్రికలు మాత్రమే కారు డిక్కీలో లభ్యమయ్యాయన్నారు. ఐతే కొంతమంది యువకులు కారులో ఉన్న అధికార పార్టీకి చెందిన కార్యకర్తతో గొడవకు దిగి కారును ముందుకు పోకుండా అడ్డుకోగా.. ఆ యువతకు సీఐ, ఇతర పోలీస్ సిబ్బంది ఎంత నచ్చ చెప్పిన వినకుండా వారితో తీవ్ర వాగ్వాదానికి దిగారు. దీంతో తమ విధులకు ఆటంకపరిచిన 14 మంది యువకులపై దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. ఈవీఎం, వివి ప్యాడ్, ఎన్నికల సామగ్రి, రక్షణ పూర్తి బాధ్యత రూట్ మొబైల్ అధికారులదని సూచించారు. రూట్ మొబైల్ లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద 24 గంటలు వాహనాలు పెట్రోలింగ్ చేస్తూ ఉండాలన్నారు. సంబంధిత రూట్ మొబైల్లో ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. రూట్ మొబైల్ కు సంబంధించిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా అవాంఛనీయమైన సంఘటనలు జరిగితే వెంటనే అక్కడికి చేరుకొని పరిష్కరించాలన్నారు. ఆ విషయము వెంటనే సంబంధిత పోలీస్ ఉన్నత అధికారులకు తెలుపాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దన్నారు. రాబోయే 48 గంటలు చాలా ముఖ్యమని తెలిపారు.డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ సామాగ్రిని వదిలి వెళ్ళవద్దని తెలిపారు.ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గ్రామాలలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలపలన్నారు. ప్రతి ఎన్నిక ఒక కొత్త అనుభవాన్ని నేర్పిస్తుందన్నారు. అధికారులు సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఐదుగురు వ్యక్తులుగానీ అంతకంటే ఎక్కువ మంది గుమికూడొద్దని సూచించారు. ప్రజలు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేసే విధంగా అన్ని రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ మడత రమేష్, గజ్వేల్ సిఐ జాన్‌రెడ్డి, రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి

నవతెలంగాణ పుల్కల్



సీఎం కేసీఆర్ బలహీనవర్గాల ఆశాజ్యోతి అని పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్‌చారి అన్నారు. గత 60 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాల్లో చేసి చూపించారని తెలిపారు. ప్రతి కులానికి సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేద కుటుంబాలను ఆదుకున్నారని తెలిపారు. కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం అవుతారని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మహేష్ బాబు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లోకేష్, సీనియర్ నాయకులు సిద్దయ్య, ఆంజనేయులు, శేఖర్‌రెడ్డి, మహమ్మద్ మౌలానా, మహమ్మద్ అబిక్ తదితరులు పాల్గొన్నారు.

నేడే పోలింగ్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో నారాయణఖేడ్ నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలున్నాయి. వీటిలో 66 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఈ నియోజకవర్గంలో 231188 మంది ఓటర్లకు గాను 116581 మంది పురుషులు, 114599 మంది మహిళలు, 8 మంది ఇతరులున్నారు. అందోల్‌లో 313 పోలింగ్ కేంద్రాలుండగా 84 క్రిటికల్ కేంద్రాలున్నాయి. మొత్తం 249248 మంది ఓటర్లుండగా వీరిలో పురుషులు 122699 మంది, మహిళలు 126543 మంది, ఇతరులు 6 ఉన్నారు. జహీరాబాద్‌లో 314 పోలింగ్ కేంద్రాల్లో 91 సమస్యాత్మక కేంద్రాలున్నాయి. మోత్తం 270785 మంది ఓటర్లుండగా వీరిలో పురుషులు 136523 మంది, మహిళలు 134259 మంది, ఇతరులు ముగ్గురున్నారు. సంగారెడ్డిలో 281 పోలింగ్ కేంద్రాలుండగా 77 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. మొత్తం 245253 మంది ఓటర్లుండగా వీరిలో పురుషులు 121636 మంది, మహిళలు 123582 మంది, ఇతరులు 35 మంది ఉన్నారు. పటాన్‌చెరులో 405 పోలింగ్ కేంద్రాల్లో 71 సెంటర్లు సమస్యాత్మకంగా గుర్తించారు. 397237 మంది ఓటర్లలుండగా పురుషులు 205045 మంది, మహిళలు 192116 మంది, ఇతరులు 76 మంది ఉన్నారు.

సిద్దిపేట జిల్లాలో..

సిద్దిపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలున్నాయి. సిద్దిపేటలో 273 పోలింగ్ కేంద్రాలున్నాయి. మొత్తం 233733 మంది ఓటర్లుండగా పురుషులు 115346 మంది, మహిళలు 118317 మంది, ఇతరులు 70 మంది ఉన్నారు. గజ్వేల్‌లో 321 పోలింగ్ కేంద్రాలున్నాయి. నియోజకవర్గంలో 274654 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 136294 మంది, మహిళలు 138353 మంది ఉన్నారు. హుస్నాబాద్‌లో 304 పోలింగ్ కేంద్రాలున్నాయి. 242177 మంది ఓటర్లలో పురుషులు 119761 మంది, మహిళలు 122412 మంది, ఇతరులు నలుగురున్నారు. దుబ్బాకలో 253 పోలింగ్ కేంద్రాలున్నాయి. నియోజకవర్గంలో 198100 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 97019 మంది, మహిళలు 101081 మంది ఉన్నారు.

మెదక్ జిల్లాలో..

మెదక్ జిల్లాలో రెండు నియోజకవర్గాలున్నాయి. నర్సాపూర్‌లో 305 పోలింగ్ కేంద్రాలున్నాయి. నియోజకవర్గంలో 221972 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 108414 మంది, మహిళలు 113551 మంది, ఇతరులు ఏడుగురున్నారు. మెదక్ నియోజకవర్గంలో 274 పోలింగ్ కేంద్రాలున్నాయి. మొత్తం 215043 మంది ఓటర్లుండగా వీరిలో పురుషులు 102820 మంది, మహిళలు 112218 మంది, ఇతరులు ఐదుగురున్నారు.

పొద్దున 5.30 గంటలకే మాక్ పోలింగ్

మూడు జిల్లాల్లోని 11 నియోజకవర్గాల్లో 3339 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచే జిల్లా కేంద్రాల నుంచి పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఈవీఎంలు, మెటీరియల్‌తో సిబ్బంది బయలుదేరి వచ్చారు. రాత్రి వరకే ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. బూతుల వారిగా ఈవీఎంలను సిద్దం చేసుకున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారు. పోలింగ్ ప్రక్రియలో ఈవీఎంలు మొరాయిస్తే వెంటనే వాటిని సరిచేసేందుకు టెక్నికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ప్రత్యామ్నాయంగా అదనపు ఈవీఎంలను కూడా సిద్దంగా ఉంచారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అవసరమైన సదుపాయాలు కల్పించారు. విద్యుత్, తాగునీరు, నీడతో పాటు వికలాంగులు, వృద్ధులకు సౌలభ్యం కోసం కూడా ఏర్పాట్లు చేశారు.

పొద్దున 5.30 గంటల నుంచే మాక్ పోలింగ్

ఈ నెల 30న పొద్దున 5.30 గంటలకే ఆయా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఆయా అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఆ ప్రక్రియ పూర్తవ్వగానే 7 గంటలకు నిజమైన పోలింగ్ ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అప్పటి వరకు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న వాళ్లందరినీ రాత్రి ఎంత సమయమైనా ఓటు వేసుకునే అవకాశం కల్పిస్తారు.

144 సెక్షన్ అమలు

పోలింగ్ రోజున మూడు జిల్లాల్లోని అన్ని గ్రామాల్లో కూడా 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. మూడు జిల్లాల్లో గుర్తించిన సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తారు. వీడియో గ్రాఫర్ల ద్వారా మినట్ టు మినట్ చిత్రీకరిస్తారు.

ఫ్లైయింగ్ స్క్వాడ్స్ నిరంతరం పర్యవేక్షిస్తారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడకూడదు. గుంపులుగా ఉన్నా గొడవపడ్డా పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. సమస్యాత్మాక కేంద్రాల్లో సాధారణ బలగాలతో పాటు అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక కేంద్రాల్లో అల్లర్లు జరగకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు. ఆ కేంద్రాల్లో సాయంత్రం గంట ముందే పోలింగ్ ప్రక్రియను ముగించనున్నారు.

12 రకాల గుర్తింపు కార్డుల్లో ఒకటి చాలు

ఓటరు పోలింగ్ కేంద్రాల్లో ఏదో ఒక గుర్తింపు కార్డు చూపించాలి. ఓటరు ఐడీ కార్డుతో పాటు మరో 12 రకాల కార్డుల్లో ఏదో ఒకటి ఉన్నా అనుమతిస్తారు. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఫించన్‌కార్డు, ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డుల్లో ఏది ఉన్నా అనుమతిస్తారు.

సంగారెడ్డి జిల్లా

మండలం	కేంద్రాలు	ఓటర్లు
నారాయణఖేడ్	296	231188
సంగారెడ్డి	281	245253
పటాన్‌చెరు	405	397237
జహీరాబాద్	314	270785
అందోల్	313	249248
మొత్తం	1609	1393711
మెదక్ జిల్లా		
నర్సాపూర్	305	221972
మెదక్	274	215043
మొత్తం	579	437015
సిద్దిపేట జిల్లా		
గజ్వేల్	321	274654
సిద్దిపేట	273	233733
దుబ్బాక	253	198100
హుస్నాబాద్	304	242177
మొత్తం	1157	948664















స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళి అమలులో భాగంగా జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఎపిక్ కార్డులు పూర్తి చేశామని, 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, ప్రపంచ దేశాలకంటే భారత దేశంలో ఎక్కువ యువత ఉందని, నూతన యువ ఓటర్ దేశానికి, ప్రజాస్వామ్యానికి పునాది వంటి వారన్నారు. ఓటును నిర్లక్షం చేయరాదని, యువత చైతన్యం కావాలని, రాజకీయ నిర్ణయాధికారం యువతదే అని, ఓటు అమ్ముకోవడం నేరమన్నారు. నూతన ఓటరు ఓటు వేసి ప్రజాస్వామాన్యన్ని గెలిపించాలన్నారు. కొత్త ఓటరు దేశానికి పునాది లాంటివారన్నారు. యువత వారి తల్లి తండ్రులకు ఓటు గురించి వివరించాలన్నారు. కుల, మత వర్గ, వర్ణ, ప్రాంత, భాష లాంటి తారతమ్య భేదాలు లేకుండా ఓటు వేయాలని తెలిపారు. డబ్బు, మద్యం, ఏదైనా వస్తువుల పంపిణీ జరిగితే, ఏదైనా ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నంబర్ 1950 ఫోన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫోటోతో ఉన్న 13 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ స్టేషన్‌కు తీసుకొని రావాలని తెలిపారు.

13 రకాల గుర్తింపు కార్డ్‌లు ఇవే

ఓటర్ ఐడి కార్డ్ (ఎపిక్), ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్, బ్యాంక్ /పోస్టఆఫీస్ (ఫోటోతో ఉన్నవి) పాస్ బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్ పోర్ట్, ఫోటోతో ఉన్న పింఛన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు, ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డ్, దివ్యంగుల గుర్తింపు కార్డ్, చట్ట సభలలో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డ్‌లు తీసుకొని పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు.

పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రతి బస్సుకు జీపీఎస్ ట్రాకింగ్
- జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

పోలింగ్ అధికారులు ఈవిఎం యంత్రాలను, పోలింగ్ మెటీరియల్‌ను చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకుని, తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా సూచించారు. బుధవారం మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు పృథ్వీ రాజ్ బీపీ, జిల్లా పోలీస్ పరిశీలకులు డీఐజి సంజయ్ కుమార్ తుకారాం, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షాతో కలిసి పరిశీలించి పోలింగ్ సిబ్బందికి, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లే ప్రతి బస్సుకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని, తిరిగి రిసిప్షన్ కేంద్రాలకు వచ్చిన తరువాత క్లోజ్డ్ కంటైనెర్‌ల ద్వారా స్ట్రాంగ్ రూమ్‌లకు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా తరలిస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితులలోను తమకు కేటాయించిన కేంద్రాలలోనే బస చేయాలని, ఓటు గోప్యతకనుగుణంగా పోలింగ్ కేంద్రంలో కంపార్ట్మెంట్, సిబ్బంది ఏజెంట్లు కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైన ఫారాలను సిద్ధం చేసుకొని ఉదయం 5:30 గంటలకు పోలింగ్ ఏజెంట్‌ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని సూచించారు. పోలింగ్‌కు సంబంధించి ఓటింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ ఎటువంటి చిన్న సంఘటన దృష్టికి వచ్చినా వెంటనే తెలియజేయాలన్నారు.



కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

అనంతరం కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈసారి ప్రతి టేబుల్ దగ్గర ఓట్ల లెక్కింపును సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, కౌంటింగ్ హాల్‌లో రౌండ్ వారీగా ఫలితాలను రిటర్నింగ్ అధికారి ప్రకటించేలా చూడాలన్నారు. పోలింగ్ ఏజెంట్‌లకు తగు వసతులు కల్పించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి సంబంధించి రౌండ్ వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసుకున్న మీడియా కేంద్రంలో పాత్రికేయులకు అందించేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్ ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎంసీఎంసీ, మీడియా సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్

సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ మీడియా సెంటర్‌ను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఎన్నికల్లో లోకల్ ఛానల్ ప్రసారాలు, ఎన్నికల ప్రకటనలు, చెక్ పోస్టుల వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల రికార్డింగ్ పనితీరును పరిశీలించారు. టోల్ ఫ్రీ నంబర్ 1950లో వచ్చిన ఫిర్యాదులు," సి " విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు, పేడ్ న్యూస్, పత్రికాప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఈవీఎంలు

నవతెలంగాణ-కొల్చారం

శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఓటింగ్ జరగనున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రానికి వివిధ పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతోపాటు ఎన్నికల అధికారులు చేరుకున్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీలు ఉండగా ఎన్నికల అధికారులు 32 పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేశారు. ప్రలోభాల కట్టడిపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎన్నికల సంఘం, అందుకు సంబంధించి విస్తృత చర్యలు చేపట్టింది. ఇప్పటికే పోలీసు అధికారులు శాంతిభద్రతలు, ప్రత్యేకించి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి ఓటింగ్ ప్రారంభం కాగా పోలింగ్ కంటే 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టాల్సి ఉంటుంది. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది.



టోప్య తండా పోలింగ్ బూత్ మార్చాలని వినతి



నవ తెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని టోప్యతాండ తండాలో 400 ఓట్లు ఉన్న పోలింగ్ బూత్‌ను గౌతపూర్‌కు మార్చడంతో తాండవాసులు, యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి సీ విజిల్ టీం, ఎంపీడీవో, తహసీల్దార్ వచ్చి తాండవాసులకు సమాధానం చెప్పారు. అనంతరం తహసీల్దార్ ముసాదిక్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు గౌతాపూర్‌లోనే ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సర్పంచ్, తాండవాసులు పోలింగ్ బూత్ మార్చాలని వినతి పత్రం ఇచ్చారని కలెక్టర్, ఆర్వోకు దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనీబాయ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రమేష్ నాయక్, బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- చేగుంట

చేగుంట పట్టణం సీఎంఆర్ కాలనీకి చెందిన గుండమైన వంశీ ఇటీవల మరణించాడు. పట్టణానికి చెందిన మహమ్మద్ రఫీ బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద కుటుంబం కావడంతో మానవత సహృదయంతో ఆ కుటుంబానికి రూ.5000లు, క్వింటాల్ బియ్యాన్ని నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సాధారణ వ్యక్తిగా ఆదుకొని తమ వంతుగా ఎంతో కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతాన్ని చాటుకుంటానన్నారు. పేదలకు సహాయం చేయడమే తమ నైతిక ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీనివాస్, మహమ్మద్ యూనిస్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లు తనిఖీ చేసిన ఆర్డీవో



నవతెలంగాణ-చేగుంట

గురువారం జరిగే ఎన్నికల్లో ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో పోలింగ్ బూతులను స్థానిక తహసీల్దార్ గియసునిసా బేగంతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఎన్నికల అధికారులతో మాట్లాడి తగు సలహాలు, సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాతో పర్యవేక్షణ

నవతెలంగాణ-మెదక్

అక్రమ మద్యం, డబ్బు ప్రజలను ప్రలోభ పెట్టే ఎలాంటి వస్తువులు అయినా పట్టుకోవడానికి డ్రోన్ నిఘా నీడలో ఎన్నికలు పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు





నవతెలంగాణ

డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్




నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను బుధవారం జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్, ఐపీఎస్ సోనమ్ టెన్సింగ్ బూటియా పరిశీలించారు. హుస్నాబాద్ ఏసీపీ సతీష్, పోలీస్ అధికారులకు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రూట్ మొబైల్ అధికారులు ఈవీఎం వివి ప్యాట్ ఎన్నికల సామాగ్రి రక్షణ బాధ్యత ఉంటుందని సూచించారు. రూట్ మొబైల్ అధికారులు వారికి కేటాయించిన రూటల్లో 48 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అదే సమయంలో ఉన్నతాధికారులకు తెలపాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటింగ్ శాతం పెంచాలని సూచించారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని సూచించారు. జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అయిదుగురుకంటే ఎక్కువ మంది గుమికూడా వద్దని తెలిపారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఫ్రీ అండ్ ఫెయిర్ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని తెలియజేయాలనుకునేవారు పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ టెన్సింగ్ భూటియా ఐపీఎస్ సెల్ నెంబర్ 8712667309కు సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. సి విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అందులో కూడా ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు.

కీలెరిగి ఓటేయండి

నవతెలంగాణ-సిద్దిపేట



అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో 'ఓటరు చైతన్యం' చిత్రాన్ని ప్రముఖ అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం బుధవారం ఆవిష్కరించారు. కీలెరిగి ఓటు వేయండి.. అభివృద్ధికి పీఠం వేయండి.. ఓటు వేసేవకాశం వచ్చిందని ఆచితూచి ఓటు వేయండి.. జన సమస్యలను పరిష్కరించే భ్యర్థిని ఎన్ను కోవాలన్నారు. కార్యక్రమములో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం , నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, గ్రెట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మహ్మద్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

అష్టాదశ శక్తిపీఠ దేవాలయంలో మంత్రి పూజలు

నవతెలంగాణ-కొండపాక





కొండపాక ఆనంద నిలయ ఆవరణలోని అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు బుధవారం సందర్శించి పూజలు చేశారు. మంత్రిని ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. అష్టాదశ పీఠ దేవత మూర్తులను సందర్శించుకున్న అనంతరం మంత్రిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. మంత్రి వెంట పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ దుర్గయ్య ట్రస్ట్ అధ్యక్షుడు అయిత నాగరాజు ఉన్నారు. దేవాలయాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్య భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో త్రిముక పోటీ

- నేనంటే నేను అంటున్న అభ్యర్థులు
- విజయం కోసం ఎదురుచూస్తున్న నాయకులు

నవతెలంగాణ-మిరుదొడ్డి

శాసనసభ ఎన్నికల్లో దుబ్బాక త్రిముక పోటీ నెలకొంది. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డిల మధ్య పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న నిర్వహించే పోలింగ్ రోజున ఓటర్లు ఎవరికి అధికంగా ఓట్లు వేస్తారో వారే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే అవకాశం ఉంది దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉప ఎన్నికల్లో గెలుపొందిన బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు మూడు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి మాజీ మంత్రి చెరుకు ముత్యారెడ్డి నియోజవర్గంలో రైతులకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడంతో దుబ్బాక ఎన్నికలు రసవత్తంగా మారాయి. నేనంటే నేనంటూ పోటాపోటీగా నియోజవర్గంలో ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా గెలుస్తామని ధీమా వ్యక్త చేస్తున్నారు. డిసెంబర్ మూడున ఓట్ల లెక్కింపు అనంతరం ఎవరు గెలుస్తారో వేచి చూడాలి.

శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం

- గ్రామాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలను గురువారం నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని 9 మండలాల్లో కావాల్సిన ఎన్నికల సిబ్బంది గ్రామాలకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు రెండు లక్షల 74, 654 ఓట్లు ఉండగా ఇందులో మహిళలు 1,38353 మంది ఉండగా, పురుషులు 1,36,294 మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారని అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో గజ్వేల్ మండలంలో 82 పోలింగ్ బూతులు ఉండగా, పురుషులు 37,917 ఓట్లు ఉండగా మహిళలు 39,157 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 77,079 మంది ఉన్నారు. జగదేవ్పూర్ మండలంలో పోలింగ్ బూతులు 36 ఉండగా పురుషులు 14,718 ఓటర్లు ఉండగా మహిళలు 15,105 మంది ఉన్నారు. మొత్తం 29,823 మంది ఓటర్లు ఉన్నారు. కొండపాక మండలంలో పోలింగ్ బూతులు 31 ఉండగా పురుషులు 12,552 మంది ఉండగా, మహిళలు 12,637 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 25,190 మంది ఉన్నారు. కుక్కునూరుపల్లిలో పోలింగ్ బూతులు 19 ఉండగా పురుషుల ఓట్లు 7,072, ఉండగా, మహిళలు 7,209 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 14,281 ఉంది ఉన్నారు. మనోహరాబాద్ మండలంలో పోలింగ్ స్టేషన్లో 22 ఉండగా పురుషులు 8,918 ఉండగా, మహిళలు 8,972 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 17,890 మంది ఓటర్లు ఉన్నారు. మర్కుక మండలం లో పోలింగ్ బూతులు 23 ఉండగా పురుషుల ఓట్లు 9,256 ఓట్లు ఉండగా మహిళలు 9,318 ఓట్లు ఉన్నాయి. మండలంలో మొత్తం ఓట్లు 18,574 ఓట్లు ఉన్నాయి. ములుగు మండలంలో పోలింగ్ బూతులు 35 ఉండగా పురుషుల ఓట్లు 14,831 ఓట్లు ఉన్నాయి, మహిళల ఓట్లు 14,473 ఓట్లు ఉన్నాయి. మొత్తం మండలంలో 29,304 ఓట్లు ఉన్నాయి. తూప్రాన్ మండలంలో పోలింగ్ బూతులు 37 ఉండగా పురుషులు 16,299 ఓటర్స్ ఉండగా మహిళలు 16,745 ఓట్లు ఉన్నాయి. మండలంలో 33,045 మంది ఓటర్లు ఉన్నారు. వర్గల్ మండలంలో పోలింగ్ కేంద్రాలు 36 ఉండగా, పురుషులు 14,731 మంది ఉండగా, మహిళలు 14,737 మంది ఓటర్లు ఉన్నారు. మండలంలో మొత్తం 29,468 మంది ఓటర్స్ ఉన్నారు. నియోజకవర్గంలో పోలింగ్ అధికారులు 321, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు 321 మంది, అదనం పోలింగ్ సిబ్బంది 642 మంది ఉన్నారు. నియోజకవర్గంలో 202 సమస్యాత్మకంగా గ్రామాలను ఎన్నికల అధికారులు గుర్తించారు. ఎన్నికల సిబ్బందికి గ్రామాలకు వెళ్లేందుకు బస్సులను అన్ని గ్రామాలకు కేటాయించి సిబ్బందిని పంపడం జరిగింది. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించుకోవాలని గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల అధికారి బన్సీలాల్ తెలిపారు.





నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ సాధారణ ఎన్నికలు ఈ నెల 30న నిర్వహించనున్నారు. జిల్లా యంత్రాంగం ఎన్నికల పోలింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. కొత్త పాత ఓటర్ల తొలగింపులు మార్పులు చేర్పులు సవరణలు చేసి తుది ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో మొత్తం దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్, చేగుంట, నార్సింగ్, అక్బర్‌పేట, భూంపల్లి ఎనిమిది మండలాలు ఉన్నాయి. నియోజకవర్గంలో మొత్తం 148 గ్రామ పంచాయతీలలో 253 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలలో మహిళ ఓటర్లు 1,01,081 ఉండగా పురుష ఓటర్లు 97,019 మంది ఉన్నారు. దుబ్బాక నియోజకవర్గం మొత్తం ఓటర్లు 1,98,100 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాయపోల్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు 32 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలలో 10,682 మంది మహిళలు, 10,442 మంది పురుషులు మొత్తం 21,125 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాయపోల్ మండలంలో వడ్డేపల్లి, అనాజిపూర్, ఎల్కల్, తిమ్మక్‌పల్లి వంటి సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదుగురు పోలింగ్ అధికారుల చొప్పున మొత్తం 160 మంది పోలింగ్ అధికారులు ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత, ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎప్పటికప్పుడు సమస్యలపై ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు. మద్యం, డబ్బుల పంపిణీ కార్యక్రమాలను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమాలను పటిష్టంగా అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శాంతిభద్రతలకు భంగం కలవకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

చరిత్ర మలుపు తిప్పిన రోజు నవంబర్ 29

- మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



చరిత్ర మలుపు తిప్పిన రోజు నవంబర్ 29 అని, కేసీఆర్ ఆమరణ దీక్ష తీసుకున్న రోజని మంత్రి హరీశ్‌రావు అన్నారు. దిక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రంగాధంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బుధవారం మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఇంటివద్ద రక్త దాన శిబిరాన్ని తన నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐతే తెలంగాణ జైత్ర యాత్ర.. లేదంటే తన శవయాత్రగా కేసీఆర్ దీక్ష చేపట్టారని అన్నారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ఆకాంక్షలు నిజం చేసిన రోజని అన్నారు. సిద్దిపేటలో అమరణ దీక్ష కోసం వస్తుంటే కరీంనగర్ అలుగునూరులో కేసీఆర్‌ను అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించారని, ఖమ్మం జైల్లో కేసీఆర్ తన దీక్ష కొనసాగించారని గుర్తు చేశారు. కేసీఆర్ పై నాటి సమైకు పాలకులు అనేక కుట్రలకు పాల్పడ్డారని, కేసీఆర్ ఆరోగ్యం క్షినిస్తుంటే, కేసీఆర్‌ను హైదరాబాద్‌కు తరలించే క్రమంలో వెలాదిగా ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. దీక్ష 9, 10 రోజున కేసీఆర్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించి, అసలు ఏం జరుగుతుందో అనే ఆందోళన కలిగిందని, కేసీఆర్ దీక్షతో అప్పటి హోంమంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయిందని ప్రకటించారని తెలిపారు. తెలంగాణ టాగ్ లైన్ నీళ్ళు, నిధులు, నియామకాలు నిజమైందంటే నాటి కేసీఆర్ పోరాటమే కారణమని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట వెనక్కి తీసుకోని పోక పోయి ఉంటే ఈ బలిదానాలు జరిగి ఉండేవి కావని విద్యార్థులు బలయ్యే వారు కాదని అన్నారు. కేసీఆర్ అరెస్టుతో తెలంగాణ ఉద్యమం విస్పోటనం గా మారిందని, కేసీఆర్ దీక్ష లేక పోతే తెలంగాణ రాష్ట్రమే లేదని అన్నారు. నేటి తెలంగాణ సాకారానికి, ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడానికి కేసీఆర్ దీక్ష నే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, నాగిరెడ్డి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఓటు వేయడం మన బాధ్యత
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్


ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలకు ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించామన్నారు. ఓటరు కార్డు స్లిప్పులు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని తీసుకుని వెళ్లి ఓటు వేయాలని కోరారు. ఈ నెల 30న ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ కొనసాగుతుందని, నిర్ణీత సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అందరికీ ఓటు వేసేందుకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసే వరకూ సైలెంట్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పౌరుడు ఓటు వేయడం మరువొద్దని కోరారు. పుకార్లను నమ్మొద్దని, ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గుర్తుచేసే అనవసరపు పుకార్లు చేస్తే సమీప పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిరంతరం పనిచేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా కానీ, డబ్ల్యు ,డబ్ల్యు , డబ్ల్యూ, ఓటర్స్, ఈ ,సీ,ఐ, గవర్నమెంట్, ఇన్, డబ్ల్యూ ,డబ్ల్యూ, డబ్ల్యూ , సీఈవో, తెలంగాణ, ఎన్ఐఈఇన్ ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటరు హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబర్ తదితర వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.



ఓటు మన గౌరవం.. మన భవిష్యత్

- ఆలోచించి ఓటు వేయండి
- బండారు రామ్మోహన్‌రావు

నవతెలంగాణ- గజ్వేల్



ఓటు వేసి ఆలోచించే బదులు ఆలోచించి ఓటు వేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోక్సత్తా నాయకులు బండారు రామ్మోహన్ రావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలలో అందరూ ఓట్లు కొంటున్నారని, డబ్బు మద్యం ఇతర ప్రలోభాలు పెడుతున్నారని అన్నారు. ఇతర తాయిలాలు పంచుతున్నారని, ఇందులో అన్ని పార్టీలు సమానమే అని, ఎవరికి ఓటు వేయాలని సందేహం వచ్చినప్పుడు ఓటర్లు గమనించాలని సూచించారు. 'తెలంగాణ ఆర్థిక ప్రగతికి ఎవరు ఊతం ఇస్తారు. విద్యా, ఆరోగ్యాలకు ఎవరు ప్రాధాన్యత ఇస్తారు. ఉపాధి కల్పన, పారిశ్రామిక కరణ, ఆర్థిక ప్రగతికి అవసరమైన చర్యలు ఎవరు తీసుకుంటున్నారో ఆలోచించాలి' అని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు వేయని వారికి ప్రశ్నించే అధికారం లేదని అన్నారు.

దుబ్బాకలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం (పోలింగ్ స్టేషన్- 34)లో సరికొత్తగా మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ బయట ఓటర్లు ఓటు వేసిన అనంతరం సెల్ఫీ ఫోటోలు దిగేందుకు ప్రత్యేకంగా 'ఓటర్ సెల్ఫీ పాయింట్' ను కూడా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు.

రూ.3 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రం వాసవి నగర్ కాలనీలోని ఓ నివాసంలో స్థానికేతరులు ఉన్నారనే ఫిర్యాదు మేరకు బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్, సంబంధిత అధికారులు తనిఖీలు చేశారు. దీంతో వారి వద్ద రూ.3 లక్షలు పట్టుబడగా, ఆ డబ్బులకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆ డబ్బులను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఎన్నికల సిబ్బందికి సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలో నేడు ఎన్నికలు నిర్వహించడానికి విచ్చేసిన పోలింగ్ సిబ్బందికి స్థానికంగా ఏర్పాట్లు చేశారు. 1400 మంది సిబ్బందికి (పిఓ , ఏపీఓ ,ఓపిఓ) పోలీసు భద్రత కల్పించి ఈవీఎం మిషన్లను వారికి కేటాయించబడిన పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో తరలించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని మొత్తం 304 పోలింగ్ కేంద్రాలకు మొత్తం సిబ్బందిని బుధవారం పోలింగ్ కేంద్రాలకు పంపించారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు సంబంధిత సామగ్రికి వందశాతం భద్రత కల్పించడానికి అదనపు క్యూఆర్‌టీ పోలీసు బృందాలు, పోలీసు రూట్ మొబైల్స్, స్ట్రైక్ ఫోర్స్ కేటాయించబడినట్లు, ఓటర్లు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వేయాలని ఎన్నికల అధికారి తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి



- గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి బన్సీలాల్

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎన్నికల ఇన్చార్జి బన్సీలాల్ తెలిపారు. బుధవారం ఎన్నికల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో పోలింగ్ సిబ్బందికి కావాల్సిన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా 321 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయగా 2, 74, 654 ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 202 సమస్రాత్మక గ్రామాలను గుర్తించినట్లు ఆయన అన్నారు. వినియోగించుకొనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల అధికారి బన్సీలాల్ తెలిపారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- మండలంలో ముస్తాబైన పోలింగ్ కేంద్రాలు
- గెలుపు మాదంటే మాదేననే ధీమాలో పార్టీల అభ్యర్థులు



నవతెలంగాణ-బెజ్జంకి

శాసన సభ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో మండలంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వెడెక్కి అయా రాజకీయ పార్టీల సమీకరణాలు సైతం రోజురోజుకు మారుతున్నాయి. అన్ని పార్టీల అభ్యర్థులు తమదైన శైలిలో జోరుగా ప్రచారం ముగించాయి. నేటికి ఓటర్ల నాడి అంతుచిక్కకపోవడంతో పార్టీల అభ్యర్థుల్లో, నాయకుల్లో అందోళన మొదలైంది. దీంతో ఇక ఎన్నికల సమరానికి ఆయా పార్టీల అభ్యర్థులు సై అంటూ గెలుపు మాదంటే మాదేననే ధీమాలో ఉన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పని చేసిన రసమయిని మూడోసారి మళ్లీ ఎన్నుకుంటారా? లేకా రెండోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణకు అవకాశమిస్తారా? ఇదివరకు ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసి రెండోసారి ఓటమిపాలై మూడోసారి ఎన్నికల బరిలో నిలిచిన ఆరెపల్లి మోహన్‌కు మొగ్గు చూపుతారా? అనే ఉత్కంఠ నియోజకవర్గంలో నెలకొంది. మానకొండూర్ నియోజకవర్గం ఓటర్లు ఎవరికి పట్టం కడతారో డిసెంబర్ 3న వెలువడే ఎన్నికల పలితాల వరకు వేచిచూడాలి. రాష్ట్రంలో మానకొండూర్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానముంది. ఇక్కడ పోటీ చేసి ఎన్నికైన అభ్యర్థులు కంచుకోటగా మలుచుకున్నారు. స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నడూ కనీస ఆదరణ లభించలేదు. మొట్టమొదటి సారిగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. కాలంతో పాటు పరిస్థితులు మారడంతో రెండు దఫాలుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొదారు. అధికార పార్టీకి ప్రత్యర్థులతో ఈ ఎన్నికల్లో మహాయుద్ధంతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎన్నో సవాళ్లను ఎదుర్కోక తప్పదని పలువురు పేర్కొంటున్నారు.

ఫుల్ జోష్‌లో కాంగ్రెస్ శ్రేణులు

ఎమ్మెల్యే రసమయిపై ఏర్పడిన వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కలిసివచ్చేలా ఉంది. స్థానిక బీఆర్ఎస్ నాయకులు గత కొద్ది కాలంగా వ్యవహరించిన తీరు, చూపిన వివక్ష ఉద్యమకారులు, బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసాయి. దీంతో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించడం.. ప్రచారానికి ప్రజలు నీరాజనం పలకడం వంటి అంశాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఫుల్‌జోష్ నింపాయి.

రసమయిపై తగ్గుముఖం పట్టిన వ్యతిరేకత

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల వాతావరణం ప్రారంభమైనప్పుడు మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి దీటుగా ఎవరు ఎదురులేదనిపించే వాతావరణం ఏర్పడింది. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నాటి నుండి గత మూడెండ్లుగా స్థానిక బీఆర్ఎస్ నాయకుల వ్యవహరించిన తీరు ఎమ్మెల్యే రసమయిపై క్రమక్రమంగా ప్రజల్లో వ్యతిరేకతకు దారితీసాయనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ నాయకులు ఏకచత్రాధిపత్యం చెలాయించడం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్హులను విస్మరించి తమ అనుచరులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కట్టబెట్టడం ఎమ్మెల్యే రసమయిపై వ్యతిరేకతకు దారితీసాయనే ఆరోపణలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసిన నాటి నుండి బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం ప్రారంభించడంతో ప్రజల్లో ఎమ్మెల్యే రసమయిపై పెరిగిన వ్యతిరేకత కొద్దికొద్దిగా తగ్గుముఖం పడుతొందని వినికిడి.

నియోజకవర్గంలో త్రిముఖ పోటీ

మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా సుమారు 10 మంది బరిలో నిలిచారు. గతంలో మాదిరిగానే నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది.

అభ్యర్థుల గెలుపులో మహిళలే కీలకం

మానకొండూర్ నియోజకవర్గంలో సుమారు 2,21,631 (పురుషులు1,08,846,మహిళలు సుమారు 1,12,766) మంది ఓటర్లున్నారు.బెజ్జంకి మండలంలో సుమారు 27,994(పురుషులు సుమారు 13,675, మహిళలు సుమారు 14,319)మంది ఓటర్లన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపులో మహిళల ఓట్లు కీలకం కానున్నాయి.

మండలంలో 42 పోలింగ్ కేంద్రాలు

మండలంలో నేడు జరుగనున్న శాసనసభ ఎన్నికలకు అధికారులు ఆయా గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతతో పాటు పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదివరకే అధికారులు ఓటర్లకు పోలింగ్ పత్రాల పంపుణీ పూర్తి చేశారు. మండలంలో సుమారు 42 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటుచేశారు.


నేడే పోలింగ్

నవతెలంగాణ- సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలో 4 నియోజకవర్గాల శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. ఇందూరు కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి అధికారులు తమ సామగ్రిని తీసుకొని వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లారు. జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ శాసనసభ నియోజక వర్గాల పరిధిలో మొత్తం 1151 (హుస్నాబాద్ 304, సిద్దిపేట 273, దుబ్బాక 253, గజ్వేల్ 321) పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో వెలుతురు వచ్చే విధంగా విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, వికలాంగుల కోసం ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేశారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో 9 లక్షల 48 వేల 664 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఎన్నికల నిర్వహణ కోసం 1151 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1151 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 2302 మంది అధర్ ప్రిసైనింగ్ అధికారులు విధులు నిర్వహిస్తారు. అదనంగా 817 మంది రిజర్వు సిబ్బందిని అధికారులు అందుబాటులో ఉంచారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 1400 మంది జిల్లా పోలీస్ సిబ్బంది, 10 కంపెనీలకు చెందిన సుమారు 1000 మంది పారా మిలటరీ సిబ్బంది విధులు నిర్వహిస్తారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 28 సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 01 ఉదయం 5 గంటల వరకు 144 సెక్షన్ జిల్లాలో అమల్లో ఉంటుంది. ప్రజలు ఎవరు 5 గురు లేదా అంతకన్నా ఎక్కువమంది జమకాకూడాదు. ఎన్నికల నిబంధనలను ఉల్లంగించి అధికంగా జనాలు గుమి కూడిన, సమావేశాలు నిర్వహించిన, మద్యం, లిక్కర్ పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు ఎవరైనా పాల్పడితే అధికారులు చర్యలు తీసు కుంటారు. 30న ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ప్ర భుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, కర్మాగారాలు, ఫ్యాక్టరీలు అన్నింటికీ వేతనంతో కూడిన సెలవులను మంజూరు చేశారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నంగునూరు



ఈ నెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుంది. నంగునూరు మండలంలో 37 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. నంగునూరు మండలంలో పురుషులు15,069, మహిళలు 15,323, ట్రాన్స్ జెండర్ 1 మొత్తం ఓటర్లు 30,393 మంది ఉన్నారు. డిసెంబర్ ఒకటి వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

ముఖ్యనేతల గ్రామాల ఓటింగ్‌పై అధికార పార్టీ దృష్టి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల్లో ఉన్న ముఖ్య నేతల గ్రామాలపై పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది. గజ్వేల్ నియోజకవర్గంలో మనోహరా బాద్ మండల కేంద్రంకు చెందిన జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ శేఖర్ స్వంత గ్రామం కావడంతో అధికార పార్టీ పోలింగ్ మెజార్టీపై దృష్టి పెట్టింది. కాళ్లకల్‌కు చెందిన ఎంపీపీ పురం నవనీత ఉన్నారు.

తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన జెడ్పీటిసి రాణి, ఘనపూర్ గ్రామానికి చెందిన ఎంపీపీ స్వప్న గ్రామాల్లో పోలింగ్ శాతం మెజార్టీపై దృష్టి పెట్టారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్ పడాలపల్లి గ్రామంతోపాటు మాజీ కార్పొరేషన్ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక్షన్ రెడ్డి గ్రామం రామాయపల్లిలో పోలింగ్ మెజార్టీ ఎలా ఉంటుందని పార్టీ అధిష్టానం పరిశీలిస్తుంది.

గజ్వేల్ మండలంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, బూరుగుపల్లి గ్రామంకు చెందిన ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాంతారావు గ్రామం ప్రజ్ఞాపూర్‌లో మెజార్టీ పోలింగ్ ఎలా ఉంటుందని పరిశీలన చేస్తున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన నాయకులుగా ఉన్నారు.

గజ్వేల్ మండలం అమ్మది పూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గజ్వేల్ మండల పరిధిలోని సింగాటం గ్రామానికి చెందిన ఎంపీపీ అమరావతి, ఇదే గ్రామం నుంచి మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు ఉన్నారు. పిడిచెడు గ్రామానికి చెందిన జడ్పిటిసి మల్లేశం, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు, వైస్ చైర్మన్ జాకీర్ ఎనిమిదో వార్డు కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

కొండపాక మండలం కేంద్రం చెందిన జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఉన్నారు. ఇదే మండలం బంధరం గ్రామానికి చెందిన ఎంపీపీ సుగుణ, అదే గ్రామానికి చెందిన తెలంగాణ సంస్కృతి మాజీ చైర్మన్ సిద్ధారెడ్డి ఉన్నారు. కొండపాక మండల కేంద్రానికి చెందిన జడ్పిటిసి అశ్విని ఉన్నారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామం చెందిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి గ్రామానికి చెందిన నాయకులు. జప్తి నాచారం చెందిన గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

కుక్కునూరు పల్లి మండలం లకుడారం చెందిన రాష్ట్ర నాయకులు దేవి రవీందర్ ఉన్నారు. పోలింగ్ తీరును ముఖ్యమంత్రి కేసీఆర్‌కి వచ్చే మెజార్టీని పార్టీ అధిష్టానం దృష్టి పెట్టింది.

జగదేవపూర్ మండలం ఒకటో ఎంపీటీసీ పరిధికి చెందిన ఎంపీపీ బాలేశం గౌడ్, ఇదే మండలం గొల్లపల్లికి చెందిన జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కొండపోచమ్మ దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చాట్లపల్లి గ్రామం చెందిన నాయకులుగా ఉన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ధవలాపూర్ ఇదే గ్రామంలో ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటెరు ప్రతాప్ రెడ్డి జన్మించారు. గ్రామంతోనే అనుబంధం చాలా వరకు ఉన్నది.

ములుగు మండలంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బాల స్నేహితుడు వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జాంగిర్ మండల కేంద్రమైన మొలుగు చెందిన నాయకులు, అదేవిధంగా జడ్పిట జెసి జయమ్మ అర్జున్ గౌడ్ గ్రామం బస్వాపూర్‌లో మెజార్టీ పోలింగ్ ఎలా ఉంటుందని పరిశీలనకు వస్తుంది. కోకొండకు చెందిన ఎంపీపీ లావణ్య గ్రామం కావడంతో అక్కడ బీఆర్ఎస్‌కు పోలింగ్ మెజార్టీ ఎలా ఉంటుందని పరిశీలన చేస్తున్నారు.


వర్గల్ మండలంలో మజీద్ పల్లి గ్రామం చెందిన ఎంపీపీ లతా రమేష్, మండల కేంద్రంకు చెందిన జడ్పిటిసి బాలమల్లు యాదవ్ ఉన్నారు. మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి సైతం వర్గల్ మండల కేంద్రంలో ఉంటారు.

మర్కుక్ మండలం ఎంపీపీ పాండు గౌడ్ స్వగ్రామం పాములపర్తి, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం స్వగ్రామం నరసన్నపేటలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల మెజార్టీ పోలింగ్ ఎలా ఉంటుందని అధికార పార్టీ ఆరా తీస్తుంది. ఏది ఏమైనా గజ్వేల్ నియోజకవర్గంలో గురువారం జరిగే అసెంబ్లీ పోలింగ్ జరిగే అంచనా వచ్చే మెజార్టీపై అధికాం పార్టీ నాయకులు దృష్టి పెట్టారు.

ముంపు బాధితులకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు మా ఓటు

నవతెలంగాణ-తొగుట

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్‌కు ఓట్లు వేసి గెలుపిస్తామని లక్ష్మాపూర్ గ్రామస్తులు తెలిపారు. బుధవారం ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ మల్లన్నసాగర్ ప్రాజెక్టులో గ్రామం ముంపనకు గురైన తమకు సర్పంచ్ కొలెచల్మ్ స్వామి సహకారంతో పరిహారాలు అందాయన్నారు. మరి కొన్ని పరిహారాలు రావాల్సి ఉందన్నారు. వాటిని ఎన్నికల అనంతరం మంత్రి, సర్పంచ్



సహకారంతో పూర్తి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు వోటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీ గెలుపిస్తామని ప్రకటించారు.

నగ్నసత్యాలు

నవతెలంగాణ-తొగుట

మిమ్మల్ని గద్దె లెక్కిస్తున్నామంటే
గడ్డి తినడానికి కాదు.. సార్లూ..
గరీబోల్లకు ఆసరాగ నిలబడుతారని..
ఓట్లేసి గెలిపిస్తున్నమంటే
ప్లాట్లూ...కోట్లు... కూడ బెట్టుకో మని
గాదు..
మా పాట్లేమన్న మార్చి మమ్మల్ని
ఉద్దరిస్తారేమోనని...
మీరేమో..
మా పేర్లమీదున్న ప్లాట్లు మీ
పేర్లమీదికి..
మార్చుకో వడితిరి..
వంగరాదు కాలం...
వంగితె కంగాలుకు మూలం అన్నట్లు..
మా అభిమానపు పార్టీ
నాయకునికి ఓటేసినామని
మస్తు మురుస్తాం...గెలిపిస్తాం..
కానీ! మీరేమో గెలువగానే
ఇంకో పార్టీల దుంకితిరి..
అదిగూడా.. కార్యకర్తల కోసమే
అంటారనుకో..
అసలు గుట్టు పెరుమాళ్ళకెరుక..
అయినా..
పార్టీ మారితే
తప్పేంటి..
అభివృద్ధి కోసమే కదా..
అభివృద్ధంటే నియోజకవర్గాం
ది.. సార్లూ..
మీ సొంత అభివృద్ధి కాదు..
ఎంతసేపూ మిమ్మల్నే తప్పుబడితే
ఎలా..
మేమేదో తప్పు చేయనట్లు..!
గదే..సార్లూ..
మీరిచ్చే నోట్లు తీసుకునేకదా..
మీకు ఓట్లేస్తున్నాం.. అంటే..
అలా అందరు లేరనుకోండి..
గంజాయి మొక్కల నడుము..
తులసిలాగ మీలోకూడా ఉన్నారు..
అక్కడక్కడా..
అందరికీ ఉచితాలెందుకు
అర్హులకీయండిచాలు..
అపాత్రదానం కూడ చేయరాదు కదా..
ఆ.... నేంజెపితే మాత్రం మీరింటారా..
చెవిటివాని ముందు శంఖం ఊదినట్లే...
చెప్పడమే మా ధర్మం..
వినకపోతే మీ ఖర్మం..
మా ఖర్మ కూడా..

- బండకాడి అంజయ్యగౌడ్, రచయిత

సరైన నాయకుడినే ఎన్నుకోవాలి

సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వానికే పట్టం గట్టాలి

- అభ్యర్థుల గురించి క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి
- ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం
- ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో 'మన గ్రామం, మండలం, నియోజకవర్గం అభివృద్ధి చెందాలి' అంటే సరైన నాయకుడిని ఎన్నుకో వాలి. అప్పుడే ప్రజలు అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి. ఎన్నికల్లో పోటీలో దిగిన అభ్యర్థుల గురించి క్షుణ్ణంగా పరిశీలించాలి. తమ సమస్యలను పరిష్కరించే నాయకత్వం ఎవరి దగ్గరుందో గుర్తించి.. ఓటు వేయాలి. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం కాబట్టి.. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని తమ భవిష్యత్‌కు మంచి పునాదులు వేసుకోవాలి. నేడు ఉద యం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్‌లో ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి.

ఓటు వేసే ముందు ప్రతీ ఒక్కరూ కొన్ని అంశాలపై దీర్ఘంగా సమీక్షించుకోవాలి. తమ భవిష్యత్‌ను ఓ నాయకత్వం చేతిలో పెడుతాం కాబట్టి.. ఆచితూచి అడుగు వేయాలి. నియోజకవర్గం పరిధిలో బరిలో నిలిచిన అభ్యర్థుల బలాబలాలను పరిశీలించాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలా స్పందిస్తున్నాడు.. సమస్యలను గుర్తించే పరిజ్ఞానం ఆ అభ్యర్థికి ఉందా లేదా తెల్సుకో వాలి. అభివృద్ధి కోసం పరితపించే వ్యక్తా కాదా.. ప్రజల కు అందుబాటులో ఉంటాడా లేదా చూసుకోవాలి. నాయకుడంటే కుటుంబం, కార్యాలయం, సమాజం, రాష్ట్రం, దేశం ఇలా వ్యవస్థ రూపం ఏదైనా.. అందరికీ దిశానిర్దేశం చేసేలా ఉండాలి. వ్యవస్థను ముందుకు నడ పాలి. సమిష్టి లక్ష్యం కోసం మెజారిటీ అభిప్రాయాలకు అనుగుణంగా నాయకుడి పనిచేయాలి. కాబట్టి అలాం టి లక్షణాలు ఉన్నాయో లేదో పరిశీలిం చాలి. సామా జిక, రాజకీయ, ఆర్థిక న్యాయపరమైన అంశాలను, మూకుమ్మడి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాయకుడు తన నిర్ణయాలను ప్రకటించాల్సి ఉంటుంది. అందుకు వేగంగా ఆలోచించడమే కాకుండా నిర్ణయాలు తీసుకోవడం.. అవి అందరికీ ఆమోదయోగ్యమైన ఉండేలా చూసుకోవడం నాయకత్వ లక్షణాల్లో అతి కీలకమైనది. కాబట్టి అలాంటి లక్షణాలు ఉన్న వారిని ఎన్నుకొంటే.. ప్రజలు ఆశించిన దానికంటే ఎక్కువగా అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా.. ఐదేండ్ల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ సుదీర్ఘంగా సమీక్షించి మంచి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే ఓటు హక్కుకు అసలైన న్యాయం జరుగుతుంది.





గ్రామాలకు చేరిన ఈవీఎంలు

ఝరాసంగం మండల వ్యాప్తంగా 36527 మంది ఓటర్లు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల వ్యాప్తంగా 49 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 36వేల 527 మంది ఓటర్లు ఉండగా.. మండలంలోని 33 గ్రామపంచాయతీలకు బుధవారం ఈవీఎంలు చేరాయి. ప్రతీ పోలీస్ స్టేషన్‌కు నలుగురు ఎన్నికల సిబ్బంది చొప్పున 196 మంది సిబ్బంది, 4 సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నట్టు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు...

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐపిఎఫ్ 28, డీఎస్పీ 01, సీఐ 02, ఎస్ఐ 01, రూట్ ఆఫీసర్స్ 21, పోలింగ్ సిబ్బంది 60 మంది పాల్గొన్నట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతరిత వస్తువులకు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పోలీసుల పూర్తి నిఘ ఉన్నట్లు తెలిపారు. మండలంలో ఎలాంటి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు లేవన్నారు.



'కాటా'విజయం సాధించాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని గణేష్‌గడ్డలోని వినాయక ఆలయంలో బొల్లారం కాంగ్రెస్ సీనియర్ నేత శివసాయి జెట్లింగ్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీనువాస్ గౌడ్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టాలని మొక్కుకున్నట్టు చెప్పారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జహీ రాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2,70,785 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో 1,36,523 మంది పురుషులు, 1,34,259 మంది మహిళలు, ముగ్గురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో మొత్తం 314పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. అందులో 91 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లో ఉన్నాయన్నారు. నియోజకవర్గం పరిధిలోని 35 రుట్లలోని, 314పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించిన ఈవీఎం, ఎన్నికల సామాగ్రిని పంపిణీ జరిగిందన్నారు. ఎన్నికల బందోబస్తుకు ఇద్దరు డీఎస్పీల అధ్వర్యంలో, 6గురు సీఐలు, 11మంది ఎస్సైలు, ఏఎస్సై/హెచ్‌సీలు 106మంది, కానిస్టేబుల్స్ 119, 287మంది హోం గార్డ్‌లు, 180మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, 16 మంది ఇతరులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. కాగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే సిబ్బందికి అన్ని విధాల శిక్షణ ఇచ్చినట్లు ఆర్‌వో వెంకటరెడ్డి తెలిపారు. ప్రతీ ఈవీఎంతోపాటు భద్రతా సిబ్బందిని కూడా పంపించినట్టు చెప్పారు. ఎన్నికలు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు, సీఐ రాజు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్‌కు సర్వం సిద్ధం

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిన్నారం మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలకు సంబంధించిన కసరత్తు బుధవారం మండల వ్యాప్తంగా కనిపించింది. పోలింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్, ఇతర సిబ్బంది గ్రామాల వారీగా ఆయా పోలింగ్ స్టేషనులకు చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల విధులకు సంబంధించిన ఏర్పాట్లలో తలమునకులయ్యారు. ఓటు హక్కు వినియోగంపై ఇప్పటికే.. అనేక రకాలైన అవగాహన కార్యక్రమాలు, చైతన్య పూరిత కార్యక్రమాలు మండల పరిధిలో నిర్వ హించిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిన్నారం మండలంలో సుమారుగా 21వేల ఓటర్లు, బొల్లారం మున్సిపా లీటీ పరిధిలో దాదాపుగా 31,000 పై చిలుకు గుమ్మడిదలలో సుమారుగా 30000కు దగ్గరగా ఓటర్లు తమ ఓటు హక్కును నేడు వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్లు ఓటు వేయనున్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRIATE (SPL. MOBILE). SANGAREDDY DISTRICT. AT. SANGAREDDY.

O.S. NO. 1138 of 2023.

Between: -

Timothy David Raj and others ...Plaintiffs

AND

Kunchala Narayana and others

To Whom so ever it may concern. ...Defendants

To

To Whom so ever it may concern.

NOTICE

Please take notice that the Plaintiffs herein has filed the above Suit against the Defendants to declare the plaintiffs are the legal heirs of Late. Victoria David Raj, who died on 28-01-1994 and also declare the plaintiffs are the absolute owners and possessors of the open Plot bearing No.806, in Survey No. 114, admeasuring 500 Sq. Yards or equivalent to 418.5 Sq. Mts, situated at Indresham Village, Patancheru Mandal, Sangareddy District, Telangana. If anybody is having objections or any claims in the said matter, they should appear before this Hon'ble Court on 12-12-2023 through person or by pleader at 10.30 A.M., failing which the matter will be decided according to the Law.

(By order of the Honorable Court)

KASIREDDY SRINIVASULU

Advocate

H. No. 24-39, Opp. Petrol Bunk, Ashok Nagar, R.C. Puram, Hyderabad – 502032. Cell No.9440085474

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT. AT. SANGAREDDY.

O.S. NO. 177 of 2023.

Between: -

Garlapati Ramulu and others ...Plaintiffs

AND

Rolla Gopala Krishna Goud and others

To Whom so ever it may concern. ...Defendants

To

To Whom so ever it may concern.

NOTICE

Please take notice that the Plaintiffs herein has filed the above Suit against the Defendants to declare the plaintiffs are the legal heirs of Late. Garlapati Prameela, who died on 10/02/2021 and also declare the plaintiffs are the absolute owners and possessors of the House bearing No. 3-98, land admeasuring 726 Sq. Yrds, Plinth area 600 Sq. Fts. ACC Sheets in Survey No. 235, and House bearing No. 2-96, land admeasuring 195 Sq. Yrds, Plinth area 600 Sq. Fts, ACC Sheets., House bearing No. 3-34, land admeasuring 150 Sq. Yrds, Plinth area 400 Sq. Fts ACC Sheets, situated at Kollur Village, Ramachandrapuram Mandal, Sangareddy District. If anybody is having objections or any claims in the said matter, they should appear before this Hon'ble Court on 12-12-2023 through person or by pleader at 10.30 A.M., failing which the matter will be decided according to the Law.

(By order of the Honorable Court)

KASIREDDY SRINIVASULU

Advocate

H. No. 24-39, Opp. Petrol Bunk, Ashok Nagar, R.C. Puram, Hyderabad – 502032. Cell No.9440085474

IN THE COURT OF THE HONBLE PRL. SENIOR CIVIL JUDGE, SANGAREDDY DISTRICT, AT SANGAREDDY.

O.S. NO. 184 of 2023.

Between: -

Bachugudem Deva Reddy ...Plaintiffs

AND

Arge Lakshmi and others

To Whom so ever it may concern. ...Defendants

To

To Whom so ever it may concern.

NOTICE

Please take notice that the Plaintiff herein has filed the above Suit against the Defendants to declare the plaintiffs are the legal heirs of Late. Bachugudem Yadamma, who died on 19-05-2021 and also declare the plaintiff are the absolute owners and possessors of Flat Bearing No.102 in the First Floor, area of 1530 Sq. Feet including areas, one car parking having Un divided share of Land 75 Sq. Yards and Flat Bearing No.103, in the First Floor, area of 1510 Sq. Feet including areas, one car parking having Un divided share of Land 74 Sq. Yards in in Survey No. 34,37/A1,37/A2,37/A3, 37/E4, 37/A4/Part, open Land and Plot Nos .1026,1027,1028,1029,1039, total extent 5173.25 Sq. Yards, situated at Muthangi Village, Patancheru Mandal, Sangareddy District., Telangana. If anybody is having objections or any claims in the said matter, they should appear before this Hon'ble Court on 23-01-2024 through person or by pleader at 10.30 A.M., failing which the matter will be decided according to the Law.

(By order of the Honorable Court)

KASIREDDY SRINIVASULU

Advocate

H. No. 24-39, Opp. Petrol Bunk, Ashok Nagar, R.C. Puram, Hyderabad – 502032. Cell No.9440085474

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT. AT. SANGAREDDY.

O.S. NO. 178 of 2023.

Between: -

Jonnada Sai Kumar and others ...Plaintiffs

AND

K. Dileep Kumar and others

To Whom so ever it may concern. ...Defendants

To

To Whom so ever it may concern.

NOTICE

Please take notice that the Plaintiffs herein has filed the above Suit against the Defendants to declare the plaintiffs are the legal heirs of Late. Jonnada Ashaiah, who died on 02-03-2019 and also declare the plaintiffs are the absolute owners and possessors of the Agricultural Land Admeasuring Ac. 1.09 Guntas in Sq No. 143/AA /1 situated at Edulanagapali Village, Ramachandrapuram Mandal, Sangareddy District. Telangana and same was purchased through registered sale deed bearing document No. 1176/1976, dated: 01-04-1976 from Paddagula Sangaiah S/o Mallaiah Since then the said Late. Jonnada Ashaiah is in peaceful possessor and enjoyment of the same. And the said Jonnada Ashaiah was sold an extent of land admeasuring 0.06 guntas (Out of Ac.1.09 Guntas,) in the above said Survey Number to T. Sai Krian through registered Sale Document No.1207 / 2018 and now physical land available admeasuring 0.37 Guntas in Sq No.143/ AA /1 situated at Edulanagapally village, Ramachandrapuram Mandal, Sangareddy. If anybody is having objections or any claims in the said matter, they should appear before this Hon'ble Court on 13-12-2023 through person or by pleader at 10.30 A.M., failing which the matter will be decided according to the Law.

(By order of the Honorable Court)

KASIREDDY SRINIVASULU

Advocate

H. No. 24-39, Opp. Petrol Bunk, Ashok Nagar, R.C. Puram, Hyderabad – 502032. Cell No.9440085474

SUMMONS FOR THE APPEARANCE OF THE OPPONENT BEFORE THE HON'BLE DY. CHIT REGISTRAR/ ARBITRATOR AT: SANGAREDDY

(Application for reference of a Dispute to Arbitration)

FILE NO.DR/CF/NO.131 OF 2023

Between:-

Gowri Renuka Chit Funds Pvt. Ltd., Sangareddy. ....Disputant

AND

Mr. Ananthoju Raghavulu and 2 Others .... Opponents

To,

Mr. Ananthoju Raghavulu S/o A.Durgaiah, Occ: Gold Smith Works, Aged about 48 Years, R/o H.No.30-276/13/249, P.B.Nagar, Old Safil Guda, Hyderabad - 500 056. M/s. Gurudatta Jewellery Works, Shop.No.1-5-18, Dhan Bazar, General Bazar, Secunderabad - 500 003. Cell: 9391314706.

Mr. Ausali Pandurangam S/o A.Manaiah, Occ: Police Constable - 1655, Aged about: 56 Years, O/O. The Police Station, Sadashivapet Town and Mandal, Sangareddy District - 502 291. R/o Plot No.98, Ameenpur Post and Mandal, Sangareddy District - 502 032. Cell: 9059064240, 9440848535.

.....Opponent No.1 & 2

WHEREAS Gowri Renuka Chit Funds Pvt. Ltd., Sangareddy has instituted a suit against you for recovery of an amount of Rs.1,05,617/- towards due of chit installments. You are hereby summoned to appear in the above Chit Registrar in person or by a pleader duly instructed and able to answer all material questions relating the suit on 08/12/2023 (Friday) by 11:00 AM and you are directed to appear before the above Chit Registrar.

Take notice that in default of appearance on the day before mentioned the suit will be heard and determined in your absence...

//BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS//

VILAS SHASTRY

ADVOCATE - SANGAREDDY.

Cell: 9849613240

నవతెలంగాణ

'అందోల్'లో ప్రముఖుల ఓట్లు..

నవతెలంగాణ-జోగిపేట

నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియో జకవర్గానికి చెందిన ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ నియోజక వర్గం పరిధిలోని వట్టిపల్లి మండలంలో గల తన సొంత గ్రామమైన పోతులబోగోడలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ, బీజేపీ అభ్యర్థి బాబుమోహన్ జోగిపేట పట్టణంలో తమ ఓటును వేయనున్నారు. బీఎస్పీ అభ్యర్థి ముప్పా రం ప్రకాశం తమ ఓటు హక్కును అందోల్ మం డలం డాకూర్‌లో వినియోగించుకోనున్నారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి వట్టిపల్లి మండలం మరలిలో, జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి అందోల్ మండలం డాకూర్‌లో ఓటు వేయనున్నారు.



అక్రమంగా నా ఓటును తొలగించారు

తహసీల్దార్‌కు బాధితుడి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కంగ్టి

మండలకేంద్రమైన కంగ్టికి చెందిన టోట్ల దత్తు అనే వ్యక్తి తన ఓటును కక్షపూరితంగా ఎలాంటి విచారణ లేకుండా ఓటరు లిస్ట్ నుంచి తొలగించారని వాపో యాడు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్‌కు దత్తు వినతిపత్రం అందజేశారు. విలువైన తన ఓటును వినియోగిం చుకో కుండా రాజకీయ దురుద్దేశంతో కక్షపురితంగా ఓటును తొలగించారని.. ఇది సరి కాదన్నారు. పై అధికారులు స్పందించి..న్యాయం చేయాలని కోరారు.



అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

నవతెలంగాణ-మునిపల్లి

ఎన్నికల వేళ ఓ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మునిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం బుదేరా వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బుదేరాలోని ఓ మద్యం దుకాణం నుంచి 8 కాటన్ల(576 బాటిళ్లు) మద్యాన్ని వికారాబాద్ జిల్లా మర్పల్లి జెడ్పీటీసీ సభ్యులు ఆటోలో తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడింది. మద్యాన్ని స్వాధీనం చేసుకుని.. కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.



విద్య ద్వారానే విజ్ఞానం

నవతెలంగాణ-ఝరాసంగం

విద్య ద్వారానే మనుషులకు విజ్ఞానం లభిస్తుందని, విజ్ఞానం ద్వారానే ఎన్నో విజయా లను సాధించడానికి మార్గం లభిస్తుందని విద్యా ర్థి ఉద్యమ నాయకులు రాజోలి మల్లేష్ అన్నారు. పొట్టిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి సర్పంచ్ రాందాస్, సమతా సైనికులు జిల్లా అధ్యక్షులు బాలరాజ్,విద్యార్థి ఉద్యమ నాయ కులు మల్లేష్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతిరావు పూలే దళితులకు విద్యను అందిం చడం కోసం ఎనలేని కృషి చేశారని, వారి త్యాగా లను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు శంశ, శేఖర్, విష్ణు, రాములు, మచెం దర్, బిచన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్నికల విధుల్లో ఉన్న వివిధ శాఖలకు చెందిన అధికా రులు, సిబ్బంది ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సంగారెడ్డి జిల్లాలో గల 5నియోజకవర్గాలైన నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్, సంగారెడ్డి, పటాంచెరు నియోజ కవర్గంలో గల మొత్తం 822-పోలింగ్ లొకేషన్లు, 1437-పోలీంగ్ స్టేషన్స్, 156-రూట్స్ మొబైల్స్ ఉన్నాయన్నారు. శాంతి యుత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహించడానికి 2632 మంది పోలీసు సిబ్బంది, 2-ప్లటూన్ల టీఎస్ఎస్‌పీ సిబ్బంది, 29-క్విక్ రియాక్షన్ టీమ్స్ క్యూ ఆర్‌టి, 6-స్ట్రయికింగ్ ఫోర్స్ 4-స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌లతో బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని వివిధ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్‌లను సందర్శించి, ఎన్నికల విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తు, ఎన్నికలు ప్రశాంతంగా శాంతి యుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల విధులు నిర్వహి స్తు న్న వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీ స్ సిబ్బంది కేంద్రబలగాలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతీ పోలిం గ్ కేంద్రాల్లో ఓటర్లకు, సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికా రులతో మాట్లాడి సరిచూసుకోవాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల విధుల్లో ఉండే సిబ్బంది ఏదైనా సమస్య వస్తే వెంటనే రూట్ మొబైల్ టీమ్‌కు సమచారం అందించాలని.. ప్రతి రూట్ మొబైల్ టీమ్ తమ రూట్‌లో ఎన్ని సాధా రణ పోలింగ్ కేంద్రాలు, ఎన్ని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఉన్నాయో పూర్తి అవగాహన కలిగి ఉండాల న్నారు. పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా చూడాలని, ఓటర్లలతో మర్యాదగా మాట్లాడాలని, అనవసర విషయాలు చర్చించొద్దన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ చేసే వారి కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలు గాలిస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని, ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియ మావలిని ఉల్లంగిస్తే వారిపై చట్టరిత్య కఠిన చర్యలుంటా యన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే.. పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజాలకు సూచించారు.



ఝరాసంగంలో కుండపోత వర్షం

- 45.2 ఎంఎంగా నమోదు
- నేలకొరిగిన చెరకు పంటలు

నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల వ్యాప్తంగా బుధవారం గంట న్నర పాటు వర్షం దంచి కొట్టింది. దాంతో వాగులు వంకలు పూర్తిగా జలమయమయ్యాయి. బుధవారం తెల్లవారుజా మున నాలుగు గంటల సమ యంలో వర్షం ప్రారంభమై ఉదయం ఆగిపోయింది. బలమైన ఈదురుగాళ్లు వీయ డం తో చెరకు, అక్కడ క్కడ తొగరి పంట, పాడి పశువుల పశుగ్రా సం పూర్తిగా నేలకొరిగాయి. ప్రస్తుతం చెరకు పంట క్రషిం గ్‌కు రావడంతో వ్యవసాయ పొలాలన్నీ బురదమయం అవడంతో.. పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మం డల వ్యాప్తంగా 45.2 ఎమ్ఎమ్‌ల వర్షపాతం నమోదైనట్లు మండల గణాంక అధికారి రాజేష్ తెలిపారు. ఎల్గోయి, క్రిష్ణాపూర్ క్లస్టర్ పరిధిలో 850,280 ఎకరా ల్లో చెరకుపంట సాగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



'అందోల్'లో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

- విధుల్లో 1417 మంది ఎన్నికల అధికారులు
- జేఎన్టీయూలో అధికారులకు సామాగ్రి అందజేత
- సామగ్రి పంపిణీ ఏర్పాట్లు పర్యవేక్షించిన అబ్జర్వర్ దీపక్ సింగ్ల

నవతెలంగాణ-జోగిపేట

అందోల్‌లో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి అయి.. పోలింగ్ సర్వం సిద్ధం అయింది. ఈ మేరకు జేఎన్టీయూ కాలేజీలో అధికారులకు ఎన్నికల సామాగ్రిని బుధవారం అందజేశారు. ఈ పోలింగ్ కోసం 1417 మంది పీఓ, ఏపీఓలను నియమించారు. మొత్తం 35 రూట్లు చేశారు. అందోల్ నియోజకవర్గంలో 313 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ మొత్తంగా 2,49248 మంది ఓటర్లు ఉండగా.. 1,26,543 మంది మహిళ ఓటర్లు, 1,22,699 మంది పురుషులు, 06 మంది ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు, అందోల్ రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను అబ్జర్వర్ దీపక్ సింగ్ పర్యవేక్షించారు. నియోజ కవర్గ పరిధిలోని గ్రామాల్లో నియమించిన సిబ్బంది పోలిం గ్ సామాగ్రిని తీసుకువెళ్లెందుకు జెఎన్‌టీయూలోని డిస్టిబ్యూషన్ సెంటర్‌కు ఉదయమే చేరుకున్నారు. వారికి ఈవీ ఎం, వీవీప్యాడ్‌లో పాటు కంట్రోల్ యూనిట్, బ్యాలెటింగ్ యూనిట్, బ్యాలెట్ పేపర్ల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అందజేశారు. సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.



అకౌంటెంట్ కావలెను
నవతెలంగాణ దినపత్రిక మెదక్ రీజియన్ పరిధిలో సంగారెడ్డి జిల్లా కేంద్రములో అకౌంటెంట్ గా పని చేయుటకు అర్హత కలిగిన వారు కావలెను.
అర్హత:- B.Com, డిగ్రీ కోర్స్
ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌లను సంప్రదించగలరు
సెల్: 9490098710, 6300545218.
అడ్రస్:- వీరభద్రనగర్, కొత్తబస్టాండ్ ఎదురుగా సుందరయ్య భవన్ ప్రక్కన సంగారెడ్డి